WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epapertelugujyothidaily.com

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 46 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | శనివారం 20 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## స్టాక్ మార్కెట్లు పతనం..

852 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్..

205 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ



## రాజ్యసభలో పెరుగుతున్న
# బీజేపీ బలం

- మూడింట రెండు వంతుల మెజారిటీ దిశగా ఎన్డీఏ..!
- వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఇప్పుడు రాజ్యసభలోనూ తన బలాన్ని మరింత పెంచుకుంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి
- ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏకు అనుకూలంగా రావడంతో, ఆ కూటమి సంఖ్యాబలం గణనీయంగా పెరిగింది
- దీంతో భవిష్యత్తులో కీలక బిల్లులను ఆమోదించుకునే దిశగా బీజేపీ మరింత బలపడుతున్నట్లు కనిపిస్తోంది



## మూసీ ప్రాజెక్టుకు
# గ్రీన్ సిగ్నల్

- మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి..
- ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి
- రక్షణ శాఖ భూములు వినియోగించుకునేందుకు కేంద్రం అనుమతి
- 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగించుకోవడానికి క్లియరెన్స్ ఇచ్చిన కేంద్రం
- వేగవంతం కానున్న మూసీ ఫేజ్-1 పనులు



హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టులో ఒక కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుగా అంతర్జాతీయ - మిగతా3లో



## నీట్ రీ-ఎగ్జామ్‌కు
# లైన్ క్లియర్

- ఆ పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు
- నీట్ రీ ఎగ్జామ్ నిలిపివేయాలని పిటిషన్
- తిరస్కరించిన సుప్రీంకోర్టు
- పిటిషన్లను అత్యవసరంగా విచారించలేమని స్పష్టం

## రాష్ట్ర, దేశ భవిష్యత్తు
# విద్యార్థుల చేతుల్లోనే

- 'తలరాతను మార్చేది చదువొక్కటే.. మీకేం కావాలో నాకు చెప్పండి'
- యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ
- డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 15 వేల మందితో ప్రతిజ్ఞ
- తెలంగాణ విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారన్న సీఎం రేవంత్ రెడ్డి
- విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని స్పష్టీకరణ
- గవర్నర్‌తో కలిసి విద్యార్థులకు యంగ్ ఇండియా కిట్లు పంపిణీ చేసిన సీఎం



హైదరాబాద్

పదేళ్లలో విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి ప్రభుత్వ, గురుకుల విద్యార్థులకు యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా 15 వేల మంది విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని ప్రశంసించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అందరూ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

**సామూహిక ప్రతిజ్ఞ చేయించిన గవర్నర్**

హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా ప్రతిష్ఠాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యార్థులకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ చేశారు. గురుకుల విద్యార్థులకు - మిగతా3లో



## మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- మేకెదాటు వద్ద కావేరి నదిపై కర్ణాటక నిర్మిస్తున్న ప్రాజెక్టుకు వ్యతిరేకంగా తీర్మానం
- ఈ ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమన్న సీఎం విజయ్
- ఇటీవల మోదీని కలిసినప్పుడు ఇదే విషయాన్ని ప్రస్తావించిన విజయ్

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో కొత్త ట్విస్ట్

- సిమ్యులేటర్ డేటాతో కొత్త అంశాలను బయటపెట్టిన పైలట్లు!
- ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై పైలట్ల సమాఖ్య సంచలన ఆరోపణలు






## రాష్ట్రంలో ప్రభుత్వం కాదు..
# మాఫియా నడుస్తోంది

- కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు పూర్తిగా విసిగిపోయారు
- ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే
- ఇప్పటినుంచే కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కాలి ఎస్.ఐ.ఆర్ లో అర్హులైన ఓట్లు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోండి
- పార్టీ సభ్యత్వ నమోదును యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి విజయవంతం చేయండి
- మల్కాజ్ గిరి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..

- ఇటీవల అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక ఒప్పందం
- కొనసాగింపుగా స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలు
- ఒప్పందం అమలు, పర్యవేక్షణపై ఈ చర్చలు
- అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ ప్రకటన
- సాంకేతిక, లాజిస్టిక్ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి





## పరీక్షల నిర్వహణల్లో లోపాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి

- ప్రధానికి కాక్రోచ్ పార్టీ చీఫ్ లేఖ
- పరీక్షల్లో గందరగోళం కారణంగా విద్యార్థుల బలవన్మరణంపై కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు దీప్కే ఆందోళన
- బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ప్రధాని మోదీకి లేఖ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్?

## 4 కేటగిరీలు
# 318 పనులు

- వీబీ జీరాంజీ జాబితా విడుదల చేసిన కేంద్రం
- ప్రస్తుతం ఉన్న ఎమ్‌జీఎన్ఆర్ఈజీఏలో 266 పనులు మాత్రమే
- జీరాంజీలో మౌలిక సదుపాయాలు కాకుండా మిగిలిన మూడింటిలో మార్పు
- వీబీ జీ - రామ్‌జీ పై కేంద్రానికి సీతక్క లేఖ



హైదరాబాద్

జులై నెల 1 నుంచి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్(వీబీ-జీ రాం జీ) ప్రారంభం కానుంది. ఈ పథకంలో గ్రామీణ జీవనోపాధి, జల సంరక్షణ, మౌలిక వసతులు, విపత్తు నిర్వహణ కేటగిరీల్లో 318 పనులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గురువారం దానికి సంబంధించిన పనుల జాబితాను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో విబీ-జీ రాం జీ పథకం అమలుకు ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసి, నిధులను కేటాయించింది. ప్రస్తుతం నడుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనూ - మిగతా3లో



# నీట్ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్



వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఈ పరీక్షను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. జూన్ 21న జరగబోయే రీ ఎగ్జామ్ యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇటీవల పరీక్ష నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవసరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తేల్చిచెప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది విద్యార్థులు, నీట్-యూజీ అభ్యర్థులు దాఖలు చేసిన ఒక ప్రత్యేక పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టాలని న్యాయవాది అదీల్ అహ్మద్ కోరారు. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని జూన్ 21న పరీక్ష నిర్వహించే సాధ్యాసాధ్యాలను పునఃపరిశీలించాలని ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. "మానసిక క్షోభ, తీవ్ర ఆందోళన, పరీక్ష రద్దు కావడం వల్ల తలెత్తిన అనిశ్చితి, తగినంత సన్నద్ధత సమయం లేకపోవడం, పరీక్ష సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీలు ఒకేలా ఉండటం, నిర్వహణాపరమైన ఇబ్బందులు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు వంటి అంశాల నేపథ్యంలో ఈ విజ్ఞప్తులు వస్తున్నాయి." అని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**రీ ఎగ్జామ్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఎవరూ సవాలు చేయలేదు : పిటిషనర్**

అయితే, రీ ఎగ్జామ్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఎవరూ సవాలు చేయలేదని, అభ్యర్థులకు తగినంత సన్నద్ధత సమయం ఇవ్వకుండా రీ ఎగ్జామ్ తేదీని ఏకపక్షంగా, అసమంజసంగా నిర్ణయించారని మాత్రమే పిటిషన్?లో పేర్కొన్నారని న్యాయవాది తెలిపారు. "రీ ఎగ్జామ్?కు? సంబంధించిన వాతావరణం, ప్రశ్నపత్రం లీక్ అయ్యిందన్న ఆరోపణలు, లీక్ అయినట్లు చెబుతున్న ప్రశ్నపత్రాలు, సోషల్ మీడియాలో వదంతులు, విస్తృతమైన తప్పుడు సమాచారం వంటి వాటితో నిండిపోయింది. దీనివల్ల అధికారులు పదేపదే స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరీక్షా ప్రక్రియ రద్దు, తదనంతర వివాదాల కారణంగా చీజుజు అభ్యర్థులు తీవ్ర మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న వార్తలు కూడా వచ్చాయని బహిరంగ నివేదికలు వెల్లడించాయి." అని పిటిషన్ పేర్కొంది. బాధిత అభ్యర్థులందరికీ పరీక్షకు సిద్ధమయ్యేందుకు తగినంత సమయం కల్పించిన తర్వాతే నిర్వహించాలని కోరారు. పరీక్షను వాయిదా వేసి కొత్త తేదీని ఖరారు చేయాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

**జూన్ 21న రీ-ఎగ్జామ్**

దేశవ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3న నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహించారు. అయితే ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న ఎన్‌టీఏ ఆ పరీక్షను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే రీ-ఎగ్జామ్?ను జూన్ 21న నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షకు సిద్ధమవుతున్న లక్షలాది మంది విద్యార్థులు చివరి దశలో వదంతులను పట్టించుకోకుండా, తమ సన్నద్ధతపై విశ్వాసం ఉంచి పరీక్షకు హాజరుకావాలని ఎన్‌టీఏ మరోసారి చెప్పింది.

## రాజ్యసభలో పెరుగుతున్న బీజేపీ బలం..

కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఇప్పుడు రాజ్యసభలోనూ తన బలాన్ని మరింత పెంచుకుంటున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏకు అనుకూలంగా రావడంతో, ఆ కూటమి సంఖ్యాబలం గణనీయంగా పెరిగింది. దీంతో భవిష్యత్తులో కీలక బిల్లులను ఆమోదించుకునే దిశగా బీజేపీ మరింత బలపడుతున్నట్లు కనిపిస్తోంది. జూన్ 18 వరకు దేశంలోని 10 రాష్ట్రాల్లో 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో ఎక్కువ స్థానాలు ఎన్డీఏ ఖాతాలోకి వెళ్లాయి. తొలుత ఏకగ్రీవంగా ఎన్నికైన 24 మంది సభ్యుల్లో 19 మంది ఎన్డీఏ కూటమికి చెందినవారు కాగా, జార్ఖండ్‌లో జరిగిన ఎన్నికలో పరిమల్ నత్వానీ విజయం సాధించడంతో ఆ సంఖ్య 20కి చేరింది. ప్రస్తుతం రాజ్యసభలో ఎన్డీఏ కూటమి మొత్తం బలం 152 స్థానాలకు చేరినట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా రాజ్యాంగ సవరణలకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీకి ఎన్డీఏ కేవలం 11 సీట్ల దూరంలో ఉండటం విశేషం. దీంతో భవిష్యత్తులో రాజ్యాంగ సవరణలకు సంబంధించిన కీలక బిల్లులను సులభంగా ఆమోదించే అవకాశం ఏర్పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు కూడా ఎన్డీఏకు కలిసి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేయడంతో ఆ స్థానాలపై చర్చ మొదలైంది. భవిష్యత్తులో మరికొంతమంది ఎంపీలు కూడా పార్టీని వీడే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. అలాంటి పరిస్థితి ఏర్పడితే, ఆ ఖాళీ స్థానాలను బీజేపీ దక్కించుకునే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో బిజూ జనతా దళ్ (బీజేడీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) వంటి పార్టీలు అధికారికంగా ఏ కూటమిలోనూ లేకపోయినా, పలు కీలక సందర్భాల్లో ఎన్డీఏకు మద్దతు ఇస్తూ వచ్చాయి. బీజేడీకి ఐదుగురు, వైఎస్సార్‌సీపీకి ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండటం కూడా ఎన్డీఏకు అదనపు బలంగా మారే అవకాశం ఉంది.

ఇక కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష భారత కూటమి బలం తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి మిత్రపక్షాలు దూరం కావడంతో ఆ కూటమి సంఖ్య 64 మంది సభ్యుల వద్దే నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో రాజ్యసభలో ఎన్డీఏ ఆధిపత్యం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాలు దేశ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

## అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా..



అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు. అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

# పరీక్షల నిర్వహణల్లో లోపాలతో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారమివ్వాలి




దేశంలో పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, పేపర్ లీక్?ల వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పరీక్షల గందరగోళం కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. తమ జీవిత కాలపు సొమ్మును ధారపోసి చదివించిన పిల్లలనే కోల్పోయి, ఆ కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలన్న తమ సంస్థ డిమాండ్‌ను దీప్కే పునరుద్ఘాటించారు. ఒకవేళ ప్రభుత్వం ఈ విషయంలో వెనకడుగు వేస్తే, ప్రస్తుత విద్యా వ్యవస్థలోని లోపాలను అంగీకరిస్తున్నట్లుగానే భావించాల్సి ఉంటుందని చెప్పారు.

పరీక్షల అనిశ్చితి భరించలేక గత కొన్ని వారాల్లోనే దేశంలో 11 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని, అందులో 5 మరణాలు గడచిన 48 గంటల్లోనే జరిగాయని మోదీకి రాసిన లేఖలో అభిజీత్? పేర్కొన్నారు. అయితే, మంత్రి ధర్మేంద్రను తొలగించడం ప్రభుత్వ బలహీనతను కాకుండా జవాబుదారీతనం పట్ల నిబద్ధతను ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. మరోవైపు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ విద్యా వ్యవస్థలో తక్షణ సంస్కరణలు తీసుకురావాలని తెలిపారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం పూర్తిగా సన్నగిల్లుతుందని దీప్కే పేర్కొన్నారు.

**జూన్ 20న జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన**

ఇదిలా ఉండగా, జూన్ 20న కాక్రోచ్ జనతాపార్టీ రెండోసారి తన నిరసన ప్రదర్శనను చేపట్టనుంది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తన నిరసనలను కొనసాగించనుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చింది. అంతకుముందు, జూన్ 6న చేపట్టిన నిరసన కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలు, నియామక పరీక్షల్లో జరిగిన అవకతవకల ఆరోపణలపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే, మొదటి నిరసనకు మంచి స్పందన రావడంతో, ప్రస్తుతం ఉద్యమాన్ని దేశంలోని ఇతర నగరాలకు కూడా విస్తరించాలని సీజేపీ యోచిస్తోంది.

**నిరసన ప్రదర్శనలో దీప్కేపై దాడి**

ఇదిలా ఉండగా, కొద్దిరోజుల క్రితం అభిజీత్ దీప్కేపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. జైపూర్‌లో నిరసన కార్యక్రమంలో అతడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా, కొందరు వ్యక్తులు అతడి వద్దకు దూసుకువచ్చారు. దీప్కే మద్దతుదారులు ఆయనను తమ భుజాలపైకి ఎత్తుకున్న సమయంలో, గుంపులో ఉన్న కొందరు అభిజీత్ చెంపపై కొడుతూ, దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడే ఉన్న సీజేపీ కార్యకర్తలు వెంటనే స్పందించి, దీప్కేను కొట్టిన వ్యక్తులపై మూకుమ్మడి దాడి చేశారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఆ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో ఫుల్? వైరలయ్యాయి. అయితే, ఈ విషయంపై అభిజీత్ స్పందిస్తూ, భౌతిక దాడులు పిరికితనానికి నిదర్శమని చెప్పారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురవ్వద్దని యువతకు సూచించారు. మరోవైపు, జైపూర్‌లోని అమరవీరుల స్మారక చిహ్నం వద్ద సీజేపీ నిరసన చేపట్టిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే, అభిజీత్‌పై దాడి చేసిన నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

## మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం



కావేరీ నదీ జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వివాదం.. 'మేకెదాటు డ్యామ్' ప్రతిపాదనతో మరోసారి తీవ్రరూపం దాల్చింది. కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద కొత్త డ్యామ్ నిర్మాణానికి జరుపుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ ఉదయం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఒక కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అధికార పక్షంతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఇతర రాజకీయ పక్షాలు పూర్తి మద్దతు ప్రకటించడంతో అసెంబ్లీ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా విజయ్ మాట్లాడుతూ... కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మేకెదాటు ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రైబ్యునల్ ఇచ్చిన తుది అవార్డుతో పాటు, ఈ విషయమై గతంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ డ్యామ్ నిర్మాణం గనుక చేపడితే దిగువన ఉన్న తమిళనాడులోని కావేరి డెల్టా పరివాహక ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, వారి జీవనాధారం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి పర్యావరణ, సాంకేతిక అనుమతులు మంజూరు చేయకూడదని తీర్మానం ద్వారా డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ తీర్మానానికి ముందే, గత నెలలో విజయ్ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని తక్షణమే అడ్డుకోవాలని కోరుతూ ఆయనకు ఒక సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించారు. కావేరి నదీ జలాల నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న ఇతర బేసిన్ రాష్ట్రాల (తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి) రాతపూర్వక అనుమతి, ఆమోదం లేకుండా కర్ణాటక ఏకపక్షంగా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీల్లేదని విజయ్ ప్రధానికి వివరించారు. ఈ విషయమై కర్ణాటకకు ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరుల శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రధాని మోదీని అభ్యర్థించారు. తమిళనాడు సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన అంశంపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంతో ఇప్పుడు బంతి కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వెళ్లింది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో కొత్త ట్విస్ట్



గత ఏడాది జూన్ 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ 171 ప్రమాదంపై కొత్త వివాదం రాజుకుంది. ఈ దుర్ఘటన పైలట్ ఆత్మహత్య వల్లే జరిగిందన్న అధికారిక వాదనను ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) తీవ్రంగా సవాల్ చేసింది. ఇది ఆత్మహత్య కాదని, విమానంలో తలెత్తిన భారీ విద్యుత్ వైఫల్యం వల్లే ప్రమాదం జరిగిందని, అందుకు తమ వద్ద తిరుగులేని సాంకేతిక ఆధారాలున్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఎఫ్ఐపీ అధ్యక్షుడు కెప్టెన్ సి.ఎస్. రంధావా మీడియా సమావేశంలో సంచలన విషయాలు వెల్లడించారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థల మధ్యంతర నివేదిక ప్రకారం... ఓ పైలట్ ఉద్దేశపూర్వకంగా ఇంధన సరఫరాను నిలిపివేయడంతో విమానం కూలిపోయిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరా నిలిచిన కేవలం 4 సెకన్లలోనే విమానంలోని అత్యవసర విద్యుత్ వ్యవస్థ అయిన 'రామ్ ఎయిర్ టర్బైన్' (ఆర్ఏటీ) యాక్టివేట్ అయిందని నివేదిక తెలిపింది. అయితే, ఈ వాదనను ఎఫ్ఐపీ పూర్తిగా తోసిపుచ్చింది. ప్రమాద సమయంలోని బరువు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తాము నిర్వహించిన సిమ్యులేటర్ పరీక్షల్లో భిన్నమైన ఫలితాలు వచ్చాయని రంధావా తెలిపారు. "మా సిమ్యులేటర్ పరీక్షల ప్రకారం పైలట్లు ఇంధన సరఫరాను మాన్యువల్‌గా నిలిపివేస్తే, బ్యాకప్ టర్బైన్ పనిచేయడానికి కనీసం 18 సెకన్ల సమయం పడుతుంది. కానీ, అధికారిక నివేదికలో చెప్పినట్లు కేవలం 4 సెకన్లలోనే అది యాక్టివేట్ కావడం భౌతికంగా, సాంకేతికంగా అసాధ్యం" అని ఆయన వివరించారు. విమానంలో ఒక్కసారిగా భారీ విద్యుత్ వైఫల్యం సంభవించడం వల్లే బ్యాకప్ టర్బైన్ అంత వేగంగా పనిచేయడం మొదలుపెట్టిందని, ఆ తర్వాతే ఇంజిన్ స్విచ్‌లు ట్రిప్ అయ్యాయని ఎఫ్ఐపీ వాదిస్తోంది. ఈ వాదనకు బలం చేకూరుస్తూ మరిన్ని ఆధారాలను ఎఫ్ఐపీ తెరపైకి తీసుకువచ్చింది. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడు, విమానం కిందకు పడిపోవడానికి ముందు క్యాబిన్‌లోని లైట్లు మిణుకుమిణుకుమన్నాయని చెప్పిన విషయాన్ని గుర్తుచేసింది. ఇది విద్యుత్ వైఫల్యం వాదనకు సరిగ్గా సరిపోతుందని పేర్కొంది. అంతేకాకుండా ప్రమాదానికి గురైన విమానంలో గతంలోనూ పలుమార్లు విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు రికార్డులు ఉన్నాయని సమాఖ్య తెలిపింది. దర్యాప్తు తీరుపై కూడా ఎఫ్ఐపీ తీవ్ర ఆరోపణలు చేసింది. భారత్‌లో అత్యుత్తమ బోయింగ్ 787 నిపుణుడిగా పేరున్న కెప్టెన్ ఆర్.ఎస్. సంధును ఉద్దేశపూర్వకంగానే దర్యాప్తు పరీక్షల నుంచి తప్పించారని రంధావా ఆరోపించారు. "ఆయనకున్న పరిజ్ఞానంతో 'పైలట్ సూసైడ్' థియరీ తప్పని తేలిపోతుంది. అందుకే ఆయన్ను పక్కనపెట్టారు. చనిపోయిన పైలట్లు తమను తాము సమర్థించుకోలేరు కాబట్టి, వారిపై నిందలు వేయడం సులభం. కానీ, విమానంలోని యాంత్రిక లేదా సాఫ్ట్‌వేర్ లోపాన్ని అంగీకరించడం ఇష్టం లేకే ఈ కుట్ర చేస్తున్నారు" అని రంధావా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ సిమ్యులేటర్ డేటాను, పరిశోధన ఫలితాలను బోయింగ్ సంస్థకు, ప్రభుత్వ ఏవియేషన్ అధికారులకు సమర్పించినట్లు ఎఫ్ఐపీ ధ్రువీకరించింది. టర్బైన్ యాక్టివేషన్ సమయంపై ఉన్న సాంకేతిక వైరుధ్యాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపే వరకు ప్రమాద తుది నివేదిక ప్రచురణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. పారదర్శక దర్యాప్తు కోసం కెప్టెన్ సంధును వెంటనే విచారణ బృందంలో తిరిగి చేర్చుకోవాలని కోరింది. ఎఫ్ఐపీ చేసిన ఈ ఆరోపణలతో విమాన ప్రమాద దర్యాప్తు మరోసారి కీలక మలుపు తీసుకుంది.

# 4 కేటగిరీలు - 318 పనులు

-మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాలు, సహజ వనరుల నిర్వహణ, వ్యక్తిగత లబ్ధిదారుల పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు వంటివి నాలుగు కేటగిరీల్లో 266 పనులు ఉండేవి. తాజాగా జీరాంజీలో మౌలిక సదుపాయాలు కాకుండా మిగిలిన మూడింటిని మార్చేశారు.

**జల సంరక్షణలో ఈ పనులు చేయాలి**

జల సంరక్షణలో చెక్‌డ్యామ్‌లు, కాలువలు, గల్లీప్లగ్‌లు, భూగర్భ డైక్‌ల నిర్మాణం, వర్షపు నీటి కాలువల మరమ్మతులు, చెరువులు, నిర్వహణ, ఇంకుడు గుంతలు, రీఛార్జ్ షాఫ్టులు, బావులు, రీఛార్జి పిట్లు మొదలైన నీటి సంరక్షణ కట్టడాల నిర్మాణం లేదా పునరుద్ధరణ, సాగునీటి బావులు, సూక్ష్మ – సాగునీటి కాలువలు మరమ్మతులు, నిర్వహణ, స్ప్రింక్లర్ సాగునీటి వ్యవస్థ ఏర్పాటు, బంజరు భూముల్లో మొక్కల పెంపకం, అటవీకరణ, భవనాలపై వర్షపు నీటి సంరక్షణ పనులు.

**గ్రామాల్లో ఏ పనులు చేయాలంటే**

గ్రామీణ మౌలిక సదుపాయాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ, సామాజిక భవనాలు, క్రీడా మైదానాలు, ఆరోగ్య కేంద్రాలు, పశువైద్య కేంద్రాలు, మార్కెట్ ?యార్డులు, శ్మశాన వాటికలు, సంతలు, గ్రంథాలయాలు, కల్యాణ మండపాలు, పాఠశాలల అదనపు గదులు, ప్రయోగశాలలు, వ్యాయామశాలలు, ప్రజా శౌచాలయాలు, వంట గదులు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు, రోడ్లు, కల్వర్టుల నిర్మాణ పనులు, ప్రహరీలు.

**జీవనోపాధిలో భాగంగా ఈ పనులు**

భూమి అభివృద్ధి, రాతిగట్లు, పండ్ల తోటల పెంపకం, సంరక్షణ పనులు, పశువులు, మేకలు, పట్టు పరిశ్రమ, చేపల చెరువులు, కల్లాలు, చేపలు ఎండబెట్టే ప్లాట్?ఫారాలు, గిడ్డంగులు, కోల్డ్? స్టోరేజీలు, శుద్ధికేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ హస్తకళల శిక్షణ కేంద్రాలు, కుటీర పరిశ్రమ వసతుల నిర్మాణాల పనులు.



**విపత్తుల నిర్వహణలో పనులు ఇవే**

విపత్తుల నిర్వహణలో భాగంగా వరద రక్షణ గోడలు, మరమ్మతులు, గట్ల నిర్మాణం, కొండ చరియలు, విరిగిపడకుండా నివారించే పనులు, విపత్తుల అనంతరం పునరావాస పనులు, నేల స్థిరీకరణ, గ్రామీణ రోడ్లు, సామాజిక ఆస్తుల పునరుద్ధరణ, అడవుల్లో మంటల నివారణ, మొక్కల పెంపకం, అగ్నిమాపక పరికరాల నిల్వ కేంద్రాల నిర్మాణం, అటవీ జంతువులు, పక్షుల సంరక్షణ కేంద్రాల పునరుద్ధరణ పనులు.

**జీరాంజీపై కేంద్రానికి సీతక్క నిరసన లేఖ**

జులై 1 నుంచి అమల్లోకి రానున్న జీరాంజీ పథకంపై కేంద్రానికి అధికారికంగా లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను లేఖ ద్వారా తెలియజేయాలని ప్రజాభవన్?లో పంచాయతీరాజ్?, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టంలో వ్యవసాయ సీజన్?లో 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం ఇవ్వాలని నిబంధన సరికాదని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. 'పంటల సీజన్‌లోనే రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అదే సమయంలో వనమహోత్సవం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఉపాధి హామీ ద్వారా చేపడతాం. 60 రోజుల విరామంతో మొక్కలు నాటే ప్రక్రియ నిలిచిపోతోంది. అది కేంద్రం చేపట్టిన హరితభారత లక్ష్యానికి విరుద్ధం. ఈ విరామం వల్ల ఆదివాసీలు, కొండ ప్రాంతాల్లో నివసించే వారి ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి.' అని సీతక్క తెలిపారు.

## రాష్ట్రంలో ప్రభుత్వం కాదు..

# మాఫియా నడుస్తోంది

రాష్ట్రంలో గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం నడవడం లేదని, కేవలం మాఫియా మాత్రమే రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర నలుమూలలా ఎవరిని కదిలించినా కాంగ్రెస్ అరాచక పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో ఎగిరేది ముమ్మాటికీ గులాబీ జెండా మాత్రమేనని స్పష్టంచేశారు. ఏ ఎన్నికలొచ్చినా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇవాళ మల్కాజిగిరిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. జిల్లాలతో పాటు హైదరాబాద్ లోని మల్కాజిగిరిలోనూ ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే ఇక్కడి సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపాలిటీలపై కూడా బీఆర్ఎస్ జెండా రెపరెపలాడటం ఖాయమని కేటీఆర్ వెల్లడించారు . తెలంగాణకు మళ్లీ మంచిరోజులు రావాలన్నా, హైదరాబాద్ అభివృద్ధి పట్టాలపై పరుగులు పెట్టాలన్న అది బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలు గుండెలనిండా ఆశీర్వదిస్తున్నారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లపాటు అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగాయని కేటీఆర్ తెలిపారు. 2014 కు ముందు ఎండాకాలం వచ్చిందంటే చాలు కరెంట్ కష్టాలతో ప్రజలు అల్లాడిపోయే వారని గుర్తుచేశారు. అపార్ట్మెంట్లు, దుకాణాల వద్ద జనరేటర్ల మోత మోగేదని, ప్రజల జేబులు ఖాళీ అయ్యేవని తెలిపారు. పరిశ్రమలకు మూడురోజుల పాటు పవర్ హాలిడేలు ప్రకటిస్తే, ఇందిరా పార్క్ వద్ద ధర్నాలు చేసే దుస్థితి ఉండేదని కేటీఆర్ స్పష్టంచేశారు. కరెంట్ తోపాటు తాగునీటి కూడా తండ్లాట ఉండేదని, ఖైరతాబాద్




లోని జలమండలి ముందు ఖాళీ బిందెలతో ప్రతినిత్యం ధర్నాలు, నిరసనలు హోరెత్తిపోయేవని అన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే ఆరు దశాబ్దాల కరెంట్ సమస్యను శాశ్వతంగా తీర్చారని, లక్ష కోట్లు ఖర్చుపెట్టి అటు వ్యవసాయానికి, ఇటు గృహ అవసరాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల తాగునీటి కష్టాలను తీర్చి, ఏకంగా 25 వేల లీటర్ల వరకు ప్రతి ఇంటికి ఉచితంగా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అనే విషయాన్ని గుర్తుచేశారు. సంక్షేమ రంగంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించామని, 200 ఉన్న పెన్షన్ ను 2000 కు పెంచుకున్నామని, ఒక్క హైదరాబాద్ లోనే లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని తెలిపారు. మల్కాజిగిరిలోనే 3500 డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చుకున్నామని తెలిపారు. 15 లక్షల మంది ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు అందించి ఆదుకున్న మేనమామ కేసీఆర్ గారు అని వెల్లడించారు. ట్రెయిలర్ చూస్తేనే సినిమా హిట్టో, ఫట్టో చెప్పే రోజులివని, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సగం సినిమా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ అసమర్థ పాలనను చూసి తిట్టుకోని రోజు లేదని స్పష్టంచేశారు. అన్నం ఉడికిందా లేదా అని చెప్పడానికి మెతుకు చాలని, 30 నెలల్లో తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందని మండిపడ్డారు.

# తెలంగాణలో సన్న బియ్యానికి రెక్కలు

**హైదరాబాద్ :** దేశంలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచినప్పటికీ.. మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు మాత్రం ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు సన్న బియ్యం నిల్వలను అక్రమంగా దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించడమే దీనికి ప్రధాన కారణం. గత 10 రోజుల్లోనే కిలోకు రూ. 5 నుంచి రూ. 7 వరకు ధరలు పెరిగాయి. ముఖ్యంగా డిమాండ్ ఉన్న రెండేళ్ల నాటి పాత బియ్యాన్ని తక్కువ పరిమాణంలో మార్కెట్లోకి వదులుతూ వ్యాపారులు సామాన్య, మధ్యతరగతి వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు.దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కానీ ఈ రికార్డు స్థాయి దిగుబడులు స్థానిక వినియోగదారులకు మాత్రం ఎలాంటి ఉపశమనాన్ని ఇవ్వడం లేదు. ఓ పక్క రాష్ట్రంలో పండించిన సన్న వడ్ల నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ.. ఓపెన్ మార్కెట్లో మాత్రం సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కొంతమంది రైస్ మిల్లర్లు, పెద్ద ఎత్తున వ్యాపారం చేసే హోల్‌సేలర్లు కుమ్మక్కై మార్కెట్లో సన్న బియ్యానికి కృత్రిమ కొరత సృష్టించడమే దీనికి ప్రధాన కారణం. ఈ అక్రమ నిల్వలు, సిండికేట్ దందా కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల బడ్జెట్ తలకిందులవుతోంది.ట్రేడర్లు, రిటైల్ వ్యాపారుల చెప్పిన వివరాల ప్రకారం.. గత 10 రోజుల్లోనే వివిధ రకాల సన్న బియ్యం ధరలు కిలోకు రూ. 5 నుంచి రూ. 7 వరకు పెరిగాయి. మధ్యతరగతి ఇళ్లల్లో ఎక్కువగా ఉపయోగించే సాంబ మసూరి రకం ధర నిన్నమొన్నటి వరకు కిలో రూ. 62 ఉండగా.. అది ఇప్పుడు ఏకంగా రూ. 68 కి చేరింది. మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉన్న రెండేళ్ల నాటి పాత బియ్యం నిల్వలను మిల్లర్లు గోడౌన్లలోనే తొక్కిపెట్టారని, వాటిని హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ ఏజెంట్ల ద్వారా అత్యధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారని తెలుస్తోంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న రకాలను మాత్రమే టార్గెట్ చేసి ఈ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏటా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం, వివిధ సంస్థలు సేకరిస్తున్నాయి. దీనికి అదనంగా మరో 10 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్న వడ్లను మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. రాష్ట్రంలో ప్రతి ఏటా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉత్పత్తి అవుతోంది. ఇంత భారీ స్థాయిలో ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ మార్కెట్లో కొరత ఏర్పడటం వెనుక పెద్ద స్కామ్ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. పేద, దిగువ మధ్యతరగతి వర్గాల నుంచి సంపన్నుల వరకు అందరూ రోజువారీ ఆహార అవసరాల కోసం సన్న బియ్యాన్నే ఇష్టపడుతుండటంతో వీటికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కర్నూలు, నిజామాబాద్, బాపట్ల, కరీంనగర్ జిల్లాల సోనామసూరి రకాలకు మార్కెట్లో విపరీతమైన క్రేజ్ ఉంది.సన్న బియ్యం పోషక విలువలతో కూడిన ముఖ్యమైన ఆహారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వైట్ రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలకే సరఫరా చేస్తుంది. దీంతో బహిరంగ మార్కెట్లో సన్న బియ్యానికి డిమాండ్ మరింత పెరిగింది. ఈ మార్కెట్ డిమాండ్‌ను కొందరు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. నిల్వలను బ్లాక్ చేసి, మార్కెట్లోకి తగినంత స్టాక్ రాకుండా

## రాష్ట్ర, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే

-మొదటిపేజీ తరువాయి

22 వస్తువులు, వసతి గృహ విద్యార్థులకు 10 వస్తువులు, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో కూడిన కిట్లు అందించారు. పాఠశాలలు, కళాశాలలను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దాలనే సమున్నత లక్ష్యంతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా 15 వేల మంది విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. విద్యార్థుల అవసరాలు తీర్చేలా యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్స్ ఉన్నాయని తెలిపారు. మంచి పని అందరూ స్వాగతించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు.

"ప్రధాని స్ఫూర్తితో డ్రగ్స్ కట్టడి కోసం ఒక గవర్నర్‌గా హిమచల్‌ప్రదేశ్‌లో కార్యక్రమాలు చేపట్టాను. ఇక్కడ ముఖ్యమంత్రితో కలిసి డ్రగ్స్ విముక్త తెలంగాణ కోసం అందరి భాగస్వామ్యంతో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తాం. ప్రత్యేక విద్యార్థులకు రూ.1505 తో కిట్, గురుకుల విద్యార్థులకు రూ.3 వేలతో కిట్ ఇస్తున్నట్లు చెప్పారు. కిట్‌లో పుస్తకాలు, యూనిఫాం వంటి సామగ్రి ఉన్నాయి. ఇది కేవలం సామగ్రి పంపిణీ కార్యక్రమం కాదు. సమాన అవకాశాలు, ఆత్మవిశ్వాసం, మంచి విద్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు, నిబద్ధతకు ఇది నిదర్శనం"

విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నాం

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా శాఖ విధ్వంసమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక సమూల ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. డైట్, కాస్మోటిక్ ఛార్జిలను పెంచామని గురుకుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. రాష్టానికి విద్యా శాఖ మంత్రి లేదనే ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా విద్యారంగాన్ని చక్కదిద్దేందుకు కృషి చేస్తున్నారని స్పష్టంచేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులను సత్కరించి, గవర్నర్, సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.

ఆరుట్ల పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాం.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలపబోతున్నాం. రాబోయే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. ఏఐ తుఫాన్‌తో కోట్లాదిమంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. అందుకే బ్లూ కాలర్ జాబ్స్ వైపు దృష్టి సారించాం. యువతకు నైపుణ్య శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపట్టాం. ఇంగ్లీష్ తో పాటు జర్మనీ, జపాన్ భాషను నేర్పిస్తున్నాం .ఐటీఐలను ఏటీసీలుగా మార్చాం... స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం.. మీలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి పదును పెట్టి గొప్ప వాళ్లుగా తీర్చిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది

సోషల్ వెల్ఫేర్‌లో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లుగా, ఐఏఎస్ లుగా, ఐపీఎస్ లుగా, రాజకీయ నాయకులుగా ఎదగాలి. మీరంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి.దేశాన్ని నడిపించే శక్తిగా ఎదగాలి.రేపటి భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉంది..మీ తలరాతను మార్చేది చదువొక్కటే. మీరు చదవండి... మీకు ఏం కావాలో ఇచ్చే బాధ్యత మీ రేవంతన్న తీసుకుంటాడు. 27.50 లక్షల మంది విద్యార్థులకు ఇవాళ యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ అందిస్తున్నాం . తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా, స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం'అని స్పష్టం చేశారు.

## మూసీ ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్



-మొదటిపేజీ తరువాయి

స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం పని అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

హైదరాబాద్ నగర ముఖచిత్రాన్ని మార్చే ప్రతిష్టాత్మక మూసి నది పునరుజ్జీవన ప్రాజెక్టు లో ఒక కీలకమైన ముందడుగు పడింది. బాపు ఘాట్ వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు వీలుగా రక్షణ శాఖకు చెందిన భూములను ఉపయోగించుకునేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్‌లోని బాపు ఘాట్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ గాంధీ సరోవర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేయడానికి మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు కేంద్ర రక్షణ శాఖ వర్కింగ్ పర్మిషన్ మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ భూముల విభాగం జూన్ 18, 2026 నాటి అధికారిక లేఖ ద్వారా భారత ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ , డిఫెన్స్ ఎస్టేట్స్ డైరెక్టర్ జనరల్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూసి ప్రక్షాళన ప్రాజెక్టులో భాగంగా ఈ ల్యాండ్ క్లియరెన్స్ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గోల్కొండలోని ఆర్టిలరీ సెంటర్ పరిధిలో ఉన్న మొత్తం 83.814 ఎకరాల రక్షణ శాఖ భూమిని ఈ ప్రాజెక్టు కోసం ఎంఆర్‌డీసీకి అప్పగించనున్నారు. ల్యాండ్ వాల్యుయేషన్ ప్రకారం ఈ భూమి మార్కెట్ విలువ అక్షరాలా × రూ. 533 కోట్లకు పైగా ఉంటుందని రక్షణ శాఖ లెక్కగట్టింది. గండిపేట, రాజేంద్రనగర్, గోల్కొండ మండలాల పరిధిలోని బండ్లగూడ, హైదర్‌గూడ, ఖిల్లా మహ్మద్ నగర్ గ్రామాల్లో విస్తరించి ఉన్న పాకెట్ 2 ‌ఞ 3, పాకెట్ 4, పాకెట్ 5, పాకెట్ 6ం భూములను ఈ గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం కేటాయించారు.ఈ భూముల బదిలీ ప్రక్రియను రక్షణ శాఖ ఒక ప్రత్యేక నిబంధనపై మంజూరు చేసింది. ఈక్వల్ వాల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విధానం ప్రాతిపదికన ఈ వర్కింగ్ పర్మిషన్ లభించింది. అంటే.. రక్షణ శాఖకు చెందిన లోకల్ మిలిటరీ అథారిటీ కి ఈ భూమికి బదులుగా సమాన విలువ కలిగిన మౌలిక సదుపాయాలను భవనాలు, రోడ్లు లేదా ఇతర మౌలిక వసతులు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇవ్వాల్సి ఉంటుంది. రక్షణ శాఖ 2016 నాటి పాలసీ నిబంధనల ప్రకారం ఈ ఒప్పందం కుదిరింది.మూసి నది , ఈసీ నదులు సంగమించే లొకేషన్‌లో ఉన్న బాపు ఘాట్ వద్ద ఈ గాంధీ సరోవర్ ప్రాజెక్టు రాబోతోంది. మహాత్మా గాంధీ అస్థికలను కలిపిన పవిత్ర స్థలమైన బాపు ఘాట్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఇక్కడ భారీ జలాశయం తో పాటు గాంధీజీ సిద్ధాంతాలను ప్రతిబింబించేలా విజ్ఞాన కేంద్రాలు, సుందరమైన పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, మరియు పర్యాటకులను ఆకట్టుకునేలా బోటింగ్ సౌకర్యాలను నిర్మించనున్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి లభించిన ఈ క్లియరెన్స్‌తో మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ పనుల వేగం పుంజుకోనుంది. గతంలో రక్షణ భూముల సేకరణ పెద్ద అడ్డంకిగా మారగా, ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ సానుకూలంగా స్పందించి పచ్చజెండా ఊపడంతో ప్రాజెక్టు డిజైన్ల అమలుకు మార్గం సుగమమైంది. కేవలం పర్యాటక రంగమే కాకుండా నగరంలోని పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి, మూసి నదిని మురికికూపంగా మార్చే డ్రైనేజీ ప్రవాహాలను అడ్డుకుని, స్వచ్ఛమైన జలాలతో ఈ సరోవరాన్ని నింపేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# కొడంగల్ నుంచే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా తీర్పు మొదలవుతుంది: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,



బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ అవగాహన సమావేశంలో మాజీ మంత్రులు





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలను అందుకోలేకపోయిందని, రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పు కొడంగల్ నియోజకవర్గం నుంచే ప్రారంభమవుతుందని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ (SIR) అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ, కొడంగల్‌లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయపథంలో నడిపిస్తామని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ, బూత్ స్థాయిలో విస్తృతంగా చేపట్టాలని సూచించిన ఆయన, ఎస్ఐఆర్ సర్వే విషయంలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సర్వే సమయంలో సరైన వివరాలు ఇవ్వకపోతే ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి కార్యకర్త తమ పరిధిలోని ఓటర్ల వివరాలు జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మెతుకు ఆనంద్‌తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే కాంగ్రెస్ 'రైతు డిక్లరేషన్'ను

# రేవంత్ సర్కార్ బొంద పెట్టింది

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు**



**సిద్దిపేట** : మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మీడి యా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ తీసుకున్న వ్యవసాయ వ్యతిరేక నిర్ణయాలను, అసంపూర్తిగా ఉన్న రైతుబంధు, నిలిచిపోయిన రైతుబీమా తదితర అంశాలను ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డిరు రాహుల్ గాంధీ జన్మదినం రోజే కాంగ్రెస్ 'రైతు డిక్లరేషన్'ను బొందపెట్టారు. వరంగల్లో రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్లో అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి గారు బోనస్ లేదు, అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు కూడా కొనుగోలు చెయ్యదు అని తేల్చి చెప్పారు. కేంద్రం ఏ పంట కొనమంటే ఆ పంట, ఎంత కొనమంటే అంతే కొంటామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయడం రాహుల్ గాంధీ జన్మదినం సాక్షిగా రైతు డిక్లరేషన్కు బొంద పెట్టడమే. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు గతంలో మాట్లాడుతూ ఎంతైనా వడ్లు పండించండి, పండించిందంతా మేమే కొంటాం అని రైతులను నమ్మబలికారు. నిన్న కేబినెట్ మీటింగ్ తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, పేపర్ మీద రాసుకొచ్చినదాన్ని జాగ్రత్తగా చదివి వినిపిస్తూ.. కేంద్రం మద్దతు ధర నిర్ణయించిన పంటలు ఎంత కొనమంటే, ఏది కొనమంటే అంతే కొంటామని చెప్పారు. ఇది పేపర్ల కేబినెట్ కాదు.. ఇది 'ఫెయిత్లెస్' కేబినెట్. రైతుల పట్ల ఏమాత్రం విశ్వాసం, నమ్మకం లేని విశ్వాస ఘాతకమైన కేబినెట్. ఎన్నికల ముందు చివరి గింజ వరకూ కొంటాం, రూ. 500 బోనస్ ఇస్తాం అని నమ్మించి, ఇప్పుడు బోనస్ లేదు, పంటలు కొనం అని కాంగ్రెస్ ప్రకటించడం రైతులను దారుణంగా మోసం చేయడమేనని అన్నారు. ఈ నిర్ణయానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో తన బాధ్యతల నుండి పూర్తిగా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కేసీఆర్ రు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం కొన్నా, కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే అన్ని పంటలూ కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఈ రైతు వ్యతిరేక నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. వెంటనే ఈ నిర్ణయాన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని రాష్ట్ర రైతాంగం పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఉత్తమ్ మాటల ప్రకారం కేంద్ర ప్రభుత్వం జొన్నలు, మక్కలు కొనదు. అంటే వచ్చే వానాకాలం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూడా మక్కలు, జొన్నలు కొనమని చేతులెత్తేసినట్టే. కానీ కేసీఆర్ ప్రభుత్వం మక్కలు, జొన్నలు కొని అండగా నిలిచింది. పప్పు దినుసులు, నూనె విత్తనాలైన కందులు, పెసలు, శనగలు, సన్ఫ్లవర్ లాంటి పంటలను కేంద్రం కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒక రైతుకు ఎకరాకు 12 క్వింటాళ్ల కందులు పండితే, అందులో మీరు 2.5 క్వింటాళ్లు కొని, మిగతా 9.5 క్వింటాళ్లను రైతు బయట మార్కెట్లో అమ్ముకోవాలా? పెసర్లు ఎకరాకు 6 క్వింటాళ్లు వస్తే కేవలం 2 క్వింటాళ్లు కొని మిగతాది రైతు బయట అమ్ముకోవాలా? సన్ఫ్లవర్ ఎకరాకు 8–10 క్వింటాళ్లు వస్తే రెండు మూడు క్వింటాళ్లు కొని మిగతావి బయట అమ్ముకోమంటావా? రైతుల కష్టాన్ని దళారుల పాలు చేయాలని చూస్తున్నావా రేవంత్ రెడ్డి? మన దగ్గర వరి విపరీతంగా పండుతుంది. 2021–22 లో కేసీఆర్ గారి హయాంలో రికార్డు స్థాయిలో 92 లక్షల టన్నులు పండితే, కేంద్రం కొనకపోయినా ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొంటామని ప్రకటించింది. అంటే వచ్చే సంవత్సరం నువ్వు అంతే కొని వదిలేస్తావా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తడిగుడ్డతో గొంతు కోసి దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. మీకు కనీసం కాసింత రైతుల పట్ల ప్రేమ ఉన్నా, మీరు నిజమైన రైతు బిడ్డ అయితే తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా విషయంలో అటు కేంద్రంలోని బీజేపీ, ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతు న్నాయి. ఎకరాకు రెండు యూరియా బస్తాలే ఇస్తామని కొత్తగా యాప్ పెట్టి, సర్క్యులర్ జారీ చేసి ఆ రెండు బస్తాల కోసం రైతులను అష్టకష్టాలు పెడుతున్నారు. కనీసం యూరియా సక్రమంగా ఇచ్చే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులంటే ఎందుకింత చిన్నచూపు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మిర్చి పంట పండుతుంది. దానికి ఎకరాకు ఐదారు బస్తాల యూరియా పడుతుంది. అలాంటిది రెండు బస్తాలు మాత్రమే ఇస్తే మిగతావి ఎక్కడికి పోవాలి. వరికి ఎకరానికి మూడు బస్తాలు అవసరమైతే రెండు ఇస్తామంటే రైతులు ఏం కావాలి. యాప్లు పెట్టి పోలీసు బందోబస్తు మధ్య పోలీస్ స్టేషన్లలో యూరియా పంచడం అత్యంత దారుణం. కేంద్ర ప్రభుత్వం అటు డీజిల్ ధరలు, ఇటు ఎరువుల ధరలు పెంచి రైతు మీద మోయలేని భారం మోపుతోంది, కానీ దానికి తగ్గట్టుగా మద్దతు ధర మాత్రం ఆ స్థాయిలో పెంచడం లేదు. ఎన్నికల ముందు అన్ని పంటలకు బోనస్ అన్నారు, తర్వాత వరికి మాత్రమే అన్నారు, ఆ తర్వాత సన్నాలకు మాత్రమే అన్నారు. ఆ సన్నాల్లో కూడా 33 రకాలకే బోనస్ అన్నారు. ఇప్పుడు నిన్నటి కేబినెట్ తర్వాత షావుకారు లెక్క చల్లగా కేవలం 7 రకాల సన్నాలకు మాత్రమే బోనస్ అంటున్నారు. ఆ 7 రకాల్లో బీపీటీ 520 లాంటి రకాలకు విపరీతమైన చీడపీడలు ఉంటాయి. దిగుబడి కూడా ఎకరానికి కేవలం 20 క్వింటాళ్లే వస్తుంది. అదే వేరే వరి రకం అయితే 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. తక్కువ దిగుబడి వచ్చే పంట వేస్తే రూ. 500 బోనస్ కంటే రైతే ఎక్కువ లాస్ అవుతాడు. బోనస్ ఇచ్చే రకాలను 33 నుంచి 7 రకాలకు ఎందుకు కుదించారో సమాధానం చెప్పాలి. పోయిన యాసంగికి రూ. 1200 కోట్ల బోనస్ ఎగ్గొట్టారు, ఈ వానాకాలం రూ. 700 కోట్ల బోనస్ ఎగ్గొట్టారు.


ఇప్పటికే సగం మంది రైతులు మీరు చెప్పిన 33 రకాల సన్నాలకు సరిపడా నారు కూడా పోశారు, ఇప్పుడు ఆ రైతుల పరిస్థితి ఏంటి. కేసీఆర్ ఏనాడూ రైతుబంధు వేయడానికి మీటింగ్ పెట్టలేదు. సమయానికి ఎలాంటి ఆర్భాటం లేకుండా 11 విడతల్లో రూ. 74 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేశారు. కానీ రేవంత్ రెడ్డి ఎకరానికో మీటింగ్ పెడుతున్నాడు. మార్చి 22న సిద్దిపేటకు వచ్చి ఆర్భాటంగా ఒక ఎకరాకు వేశాడు. కేసీఆర్ జగిత్యాల వెళ్లగానే ఇంకో మీటింగ్ పెట్టి మరో ఎకరానికి వేశాడు, నిన్న మధిరలో ఇంకో ఎకరానికి ఇస్తామని ప్రకటించాడు. నర్మెట్టలో ఆయిల్ ఫ్యాక్టరీకి రిబ్బన్ కట్ చేయడానికి వచ్చి కనీసం సిగ్గు లేకుండా 45 రోజుల్లో రైతుబంధు పూర్తి చేస్తామని ఒట్టిగా మాటలు చెప్పావు రేవంత్ రెడ్డీ. 91 రోజులైనా నువ్వు చెప్పిన ఆ తొమ్మిది వేల కోట్లు ఇంకా రైతుల ఖాతాల్లో పడలేదని అన్నారు. ఎన్నికల ముందు రైతుబంధు రూ. 10,000 ఉంటే రూ. 15,000 ఇస్తామని చెప్పావు. కానీ 2024–25 వానాకాలం రైతుబంధు ఏ ఒక్క ఎకరానికి కూడా ఇవ్వకుండా గుండు సున్నా చేశావు. 2024–25 యాసంగికి మూడెకరాలకు ఇచ్చి మిగతా అందరికీ ఎగ్గొట్టారు. 2025–26 యాసంగికి రెండెకరాలకు ఇచ్చి మిగతా రైతులకు ఎగ్గొట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ఐదు పంటలు కలుపుకుని రైతుభరోసా కింద రైతాంగానికి ప్రభుత్వం బాకీ పడిన మొత్తం ఏకంగా రూ. 29,358 కోట్లు. రైతుబీమా గురించి నిన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతున్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు ఏ జిల్లాకు వెళ్లినా రైతుబీమా ఆగిందా లేదా అన్నది మీరే సమాధానం చెప్పాలని అన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**జగిత్యాల** : జగిత్యాల పట్టణంలోని పురాతన పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు . డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు దృష్ట్యా పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేసి, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కేబుల్ పనులు పూర్తి కాకుండానే వదిలేసిన గుంతలు.. దర్గా రోడ్డుపై ప్రమాదకరంగా





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19**

కొత్తూరు మున్సిపల్ కేంద్రంలోని దర్గా రోడ్డులో కేబుల్ వైర్ల ఏర్పాటు కోసం తవ్విన గుంతలను సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు అలాగే వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి మధ్యలో, పక్కన తవ్విన గుంతలు రోజులుగా మూసివేయకపోవడంతో అవి ప్రమాదకరంగా మారాయి. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు ప్రమాద భయంతోనే రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో వాటి లోతు గుర్తించడం కష్టంగా మారిందని, ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలను వెంటనే పూడ్చివేసి రహదారిని సురక్షితంగా మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కేబుల్ పనుల నిర్లక్ష్యం.. దర్గా రోడ్డుపై ప్రజల ప్రాణాలతో చెలగాటం!" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు కొత్తూరులో ఆరు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏఈ రమేష్ గౌడ్



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ తెలిపారు. 11 కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహించనున్న మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కుమ్మరిగూడ, తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ ప్రాంతం, ఫాతిమాపూర్, కొత్తూరు ఎస్సీ వాడ, విజయలక్ష్మి పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిపోనుంది. పనులు పూర్తయ్యిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం వల్ల కలిగే అసౌకర్యాన్ని వినియోగదారులు అర్థం చేసుకుని శాఖకు సహకరించాలని ఏఈ రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు.

## రాహుల్ గాంధీ జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ, కోశాధికారి చింత సాయి తేజేశ్వర్





**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తూరులో కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపా లిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్ ఆధ్వర్యంలో కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న రాహుల్ గాంధీ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నరసింహ గౌడ్, హస్సేన్, సుమన్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుంటూ వారికి అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# మియాపూర్ -- ఆల్విన్ క్రాస్ రోడ్స్ గ్రేడ్ సెపరేటర్ పనుల పురోగతి సమీక్ష





**భూసేకరణ, పనుల పురోగతిపై చర్చ**
**సమన్వయం పెంచి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు**

**తెలుగుజ్యోతి మియాపూర్:19 జూన్ :**

మియాపూర్ క్రాస్ రోడ్స్ మరియు ఆల్విన్ క్రాస్ రోడ్స్ వద్ద నిర్మాణంలో ఉన్న గ్రేడ్ సెపరేటర్ పనులను ఉన్నతాధికారులు సమీక్షించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ జి. శ్రీజన ఐ ఏ ఎస్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ్ అమిత్ ఐ ఏ ఎస్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ శ్రీ మయాంక్ సింగ్ ఐ ఏ ఎస్ తదితరులు సంబంధిత అధికారులతో కలిసి పనుల ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భూసేకరణ స్థితి, ప్రస్తుత నిర్మాణ పురోగతి, అలాగే పనులలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలపై సమగ్రంగా సమీక్షించారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అనుమతులు, భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచి ప్రజలకు త్వరగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# దేశ ప్రజల గొంతుకై నిలుస్తున్న ప్రజా సేవకుడు రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు..





**రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా సౌందర్య రాజన్ అధ్వర్యంలో ఆసుపత్రి లో పండ్ల పంపిణీ..**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జూన్ 19:**

భారత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టి పి సి సి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని రోగుల కి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మరబోయిన అనిల్ కుమార్ యాదవ్,రాములు గౌడ్,డివిజన్ అధ్యక్షులు జహంగీర్,అలీ,నగేష్ నాయక్, నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,శామ్యూల్ కార్తీక్,విజయ్ భాస్కర్ రెడ్డి,పట్వారీ శశిధర్,మన్నేపల్లి సాంబశివ రావు,యలమంచి ఉదయ్ కిరణ్,నర్సింగ్ రావు,శివ,ఇస్మాయిల్, హరికిషన్, యాదయ్య,వెంకట్ రెడ్డి,గఫూర్, దోర్నాల రవి కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మహేందర్,భాస్కర్ చారి, మల్లెల జయ, సాయి,సతీష్,మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,జయ,శాంత,అనిత తదితరులు పాల్గొనారు..

## ఆవుల మృతితో రైతుకు తీరని నష్టం.. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్



**కుమ్మరిగూడ ఘటనపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రైతు రఘునందన్‌కు చెందిన 8 ఆవులు, ఒక దూడ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత రైతును పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, పాడి రైతుకు ఆవులే జీవనాధారం అని, ఒక్కసారిగా 8 ఆవులు, ఒక దూడ మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ఘటనలో రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతు తెలిపిన వివరాల ప్రకారం, షెడ్‌లో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు మేతలో యూరియా కలపడంతో ఆ మేతను తిన్న ఆవులు తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కొక్కటిగాకుప్పకూలిపోయాయి. చికిత్స అందించేలోపే 8 ఆవులు, ఒక దూడ మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, నిర్లక్ష్యానికి కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అంజయ్య యాదవ్ అధికారులను కోరారు. పాడి రైతుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, చంద్రకళ రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రవి నాయక్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రగతి భవన్ లో మంత్రి అనసూయ సీతక్క ను కలిసిన ఉపాధ్యాయ సంఘం నేతలు.

**తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 19 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**



సంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ ప్రగతిభవన్ లో వివిధ విద్యారంగ సమస్యలపై శ్రీమతి ధన సిరి అనసూయ సీతక్కకు వినతి పత్రం ఇస్తున్న ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండల వెంకటరెడ్డి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దపురం దుర్గయ్య ఉన్నారు

## జేఈఈ అడ్వాన్స్‌లో జాతీయ స్థాయి ప్రతిభ.. గౌతమ్ నాయక్‌కు ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్




**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19**

షాద్‌నగర్, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఆల్ ఇండియా ఎస్టీ కేటగిరీలో 73వ ర్యాంకు సాధించి కొత్తూరు ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చిన గౌతమ్ నాయక్‌ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, కొత్తూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఘనంగా సన్మానించారు.కొత్తూరు టీఆర్ఎస్ పార్టీ నాయకుడు రవి నాయక్ కుమారుడైన గౌతమ్ నాయక్ సాధించిన ఈ అద్భుత విజయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ, కష్టపడి చదివితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు.

గౌతమ్ నాయక్ సాధించిన ర్యాంకు కొత్తూరు మండలానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు గౌతమ్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, తాజా మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, తాజా మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, అనిత శ్రీనివాస్ గౌడ్, చంద్రకళ రాజేందర్ గౌడ్, గూడూరు మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,

## కొర్లకోట గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం




**వందమందికి పరీక్షలు ఉ ఉచితంగా మందులు పంపిణీ**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో శ్రీ సాయి డెంటల్ కాలేజ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొర్లకోట గ్రామ ప్రజలు సుమారు వందమంది రోగులకు ఉచితంగా దంత వైద్య సేవలు అందించారు. అలాగే బాధితులకు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దంత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్ కిట్ల పంపిణీ..



**తెలుగుజ్యోతి,హఫీజ్ పేట్ జూన్ 19:**

ప్రజా గొంతుకై నిలిచిన నాయకుడు, రాజ్యాంగ రక్షణే శ్వాసగా సాగుతున్న ప్రజా పంథా అడుగడుగునా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న మా జన హృదయ విజేత నిజాయితీ, ధైర్యమే ఆయుధాలుగా ఎంతటి అడ్డంకులు ఎదురైనా ప్రజల కోసం నిలబడే నిజమైన ప్రజా నాయకుడు "ద్వేషపు మార్కెట్లో ప్రేమ దుకాణాన్ని తెరిచి (మొహబ్బత్ కీ దుకాన్), దేశాన్ని ఐక్యత వైపు నడిపిస్తున్న నిగర్వి." ప్రజా సంక్షేమం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి, అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకం.కాంగ్రెస్ అగ్రనేత, నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని, శుక్రవారం రోజు హఫీజ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

**అనంతరం గౌతమ్ గౌడ్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థి-విద్యార్థినులకు ఉచితంగా పుస్తకాలు, పెన్సిల్ కిట్లను అందజేశారు.**

ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ... దేశ ప్రజల సంక్షేమం కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని దేశ ప్రధానమంత్రిగా చూడాలన్నదే తమ ఆకాంక్ష అని ఆయన ఈ సందర్భంగా వ్యక్తపరిచారు. దేశ భవిష్యత్తును మార్చగలిగే నాయకత్వం ఒక్క రాహుల్ గాంధీ కే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు జమీర్ (లిమ్రా), జ్ఞానేశ్వర్, వీరేందర్, గోపి, సుధీష్, జహీర్, రాము, ఇమ్రాన్, వికాస్ , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తూరు లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌కు రాష్ట్రస్థాయి విద్యార్థిని ఘనంగా సన్మానించిన పాఠశాల డైరెక్టర్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19**





కొత్తూరు మున్సిపాలి కేంద్రంలోని 2018-19 విద్యా సంవత్సరంలో కొత్తూర్ లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో పదో తరగతి పూర్తి చేసిన మాజీ విద్యార్థి, చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.పాఠశాలలో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించిన విద్యార్థి విజయంపై డైరెక్టర్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ పార్వతి, అభినందనలు తెలిపారు. కృషి, అంకితభావం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి సాధించిన విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, కఠోర శ్రమే విజయానికి పునాదులని పేర్కొన్నారు.పాఠశాల నుంచి సీఏ వంటి ప్రతిష్ఠాత్మక అర్హత సాధించడం గర్వకారణమని యాజమాన్యం తెలిపింది. మాజీ విద్యార్థి ఈ ఘనతతో పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారని పేర్కొంటూ ప్రత్యేక అభినందనలు తెలియజేసింది.సీఏ పరీక్షల్లో విజయంతో లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌కు మరో అరుదైన గౌరవం అని విద్యా వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# నల్లగండ్ల లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహణ..**

**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూన్ 19:**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏ ఐ సి సి) అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం దేశ నిర్మాణంలో అందించిన సేవలు చిరస్మరణీయమని, మాజీ ప్రధానులు రాజీవ్ గాంధీ దూరదృష్టి భారతదేశాన్ని సమాచార సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపిందని, ఇందిరా గాంధీ నాయకత్వం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్




పాల్గొని రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, దేశ ఐక్యత, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా ప్రజల మధ్యకు వెళ్లే నాయకత్వం ఆయనదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఐఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్, నాయకులు వీరేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, మన్నేపల్లి సాంబశివరావు, పట్వారీ శశిధర్, రాములు గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, గిరిబాబు, శేఖర్ ముదిరాజ్, భాష్పక యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, యాదయ్య, హరి కిషన్, జంగం గౌడ్, ప్రభాకర్, మెహమూద్, మునాఫ్ ఖాన్, శ్రీహరి గౌడ్, గఫర్, జావేద్, భరత్, సతీష్, జయసాయి, రాజు, లక్ష్మణ్, శివ గౌడ్, శ్రీనాథ్, శ్రీకాంత్ గౌడ్, రవి కుమార్ గౌడ్, హనుమంతు, తిరుపతి, వెంకట్ రెడ్డి, అలీ, నర్సింగ్ రావు, ఇస్మాయిల్, బాలరాజ్ ముదిరాజ్, సాయి కిషోర్, ముజీబ్, శివ, శంకర్, దస్తగిరి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్, చంద్రమౌళి, కోటేష్, బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, లక్ష్మి, అనిత, పర్వీన్, జయ, నాజియా, డివిజన్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, డీసీసీ, సేవాదళ్ నాయకులు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్ల వల్ల ట్రాఫిక్ జామ్.. నరకయాతన అనుభవిస్తున్న అమీన్‌పూర్ వాసులు





**అమీన్‌పూర్, జూన్ 19: తెలుగు జ్యోతి**

అమీన్‌పూర్‌లోని సాయిబాబా దేవాలయం సమీపం, గాంధీ విగ్రహం సెంటర్ ప్రాంతాల్లో వారానికి ఒకసారి నిర్వహించే మార్కెట్లు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ వల్ల వ్యాపారులకు, కొనుగోలుదారులకు సౌలభ్యం కలుగుతున్నప్పటికీ, అదే సమయంలో వేలాది మంది ప్రజలు ట్రాఫిక్ కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోందని చెబుతున్నారు. మార్కెట్ రోజు రాగానే ప్రధాన రహదారులు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రోడ్లపైనే దుకాణాలు, వాహనాల పార్కింగ్, కొనుగోలుదారుల రద్దీ కారణంగా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోతోంది. ఒక వైపు నుంచి వాహనం వస్తే మరో వైపు వాహనం ఆగాల్సిన పరిస్థితి నెలకొంటోంది. అమీన్‌పూర్‌లోని గాంధీ విగ్రహం సెంటర్ కీలక కూడలి కావడంతో అక్కడ ఏర్పడే ట్రాఫిక్ ప్రభావం పలు కాలనీలపై పడుతోంది. సాయిబాబా ఆలయం పరిసర ప్రాంతాల్లోనూ పరిస్థితి దాదాపు ఇదే విధంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగాలకు వెళ్లేవారు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సైతం సకాలంలో వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు మార్కెట్‌ను వ్యతిరేకించడం లేదని, కానీ మార్కెట్ నిర్వహణకు సరైన స్థలం కేటాయించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మార్కెట్ రోజు ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ సిబ్బంది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు వారానికి ఒక్కరోజు మార్కెట్ నిర్వహిస్తున్నప్పుడు సరైన ప్రణాళిక ఎందుకు ఉండదు ప్రధాన రహదారులపైనే మార్కెట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమిటి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు ప్రజల ఇబ్బందులను అధికారులు గుర్తించడం లేదా ప్రమాదం జరిగిన తర్వాతే చర్యలు తీసుకుంటారా మార్కెట్ ఉండాలి... కానీ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలి. వ్యాపారులకు ఉపాధి, ప్రజలకు సౌకర్యం రెండూ ఉండేలా ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేయాలి" అని అమీన్‌పూర్ ప్రజలు కోరుతున్నారు. వారానికి ఒక్కరోజు జరిగే మార్కెట్ కారణంగా వేలాది మంది ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవడం సమంజసం కాదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్

# దుర్వాసనకు గుడ్‌బై... అమీన్‌పూర్‌లో చెత్త కొండల తొలగింపుకు అధికారుల స్పీడ్ ఆపరేషన్

**అమీన్‌పూర్, జూన్ 18: తెలుగు జ్యోతి**

నెలల తరబడి పేరుకుపోయిన చెత్త కుప్పలు, భరించలేని దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అమీన్‌పూర్ పరిసర కాలనీల ప్రజలకు ఎట్టకేలకు ఉపశమనం లభిస్తోంది. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తున్నారు. గత కొంతకాలంగా డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసన కారణంగా స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండగా, సమస్యను గుర్తించిన అధికారులు వెంటనే రంగంలోకి దిగి భారీ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఐడిప్యూటీ కమిషనర్ ప్రదీప్, డిపార్ట్‌మెంటల్ ఇంజనీర్ వెంకటరమణ, రెవెన్యూ అధికారి మనోహర్, డంపింగ్ యార్డ్ ఇంచార్జ్ నవీన్ సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి చెత్త తొలగింపు పనులను వేగవంతం చేశారు. భారీ యంత్రాలు, జేసీబీలు, టిప్పర్లు వినియోగించి చెత్తను నిరంతరం తరలిస్తున్నారు. ఉదయం ప్రారంభమైన పనులు రాత్రి వరకు కొనసాగుతూ డంపింగ్ యార్డ్‌ను పూర్తిగా శుభ్రపరిచే లక్ష్యంతో అధికారులు కృషి చేస్తున్నారు. చెత్త కుప్పల కారణంగా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ప్రజల వినతులను సానుకూలంగా స్వీకరించిన అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "ప్రజలకు ఏ కష్టం వచ్చినా మేము అండగా ఉంటాం. డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజలు





వ్యక్తం చేసిన ఆందోళనను పూర్తిగా అర్థం చేసుకున్నాం. అందుకే ఈ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తున్నాం. వీలైనంత త్వరగా చెత్తను పూర్తిగా తొలగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా మారుస్తాం. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు కూడా చేపడుతున్నాం" అని తెలిపారు. రెవెన్యూ అధికారి మనోహర్ మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం మా ప్రధాన బాధ్యత. డంపింగ్ యార్డ్ సమస్యను పూర్తిగా పరిష్కరించే వరకు అధికారులు, సిబ్బంది నిరంతరం పని చేస్తారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా ప్రజలు నేరుగా అధికారులకు తెలియజేయవచ్చు. సమస్యల పరిష్కారానికి మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలతో గతంలో చెత్త కొండలుగా కనిపించిన ప్రాంతం క్రమంగా పరిశుభ్రంగా మారుతోంది. చెత్త తొలగింపు పనులు వేగంగా కొనసాగుతుండటంతో స్థానిక కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో రోజులుగా దుర్వాసనతో బాధపడుతున్న తమకు ఇప్పుడు ఉపశమనం లభిస్తోందని ప్రజలు చెబుతున్నారు. అమీన్‌పూర్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అధికారులు చేపట్టిన ఈ స్పీడ్ ఆపరేషన్‌కు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన అధికారుల చర్యలు ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చెత్త పూర్తిగా తొలగించి డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు వేగంగా ముందుకు సాగుతున్నారు.

# చక్రపురి కాలనీ రోడ్లు గుంతలమయం..

## అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం




**పటాన్చెరు , జూన్ 19: తెలుగు జ్యోతి**

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ, ఎంపైర్ మీడోస్ మరియు పరిసర ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా చక్రపురి కాలనీ నుంచి బాచుపల్లి, మియాపూర్ వైపు వెళ్లే రహదారులు గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండగా, ఆటోలు, స్కూల్ బస్సులు, అత్యవసర సేవల వాహనాలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం గుంతలను మట్టితోనైనా పూడ్చే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఒకసారి దెబ్బతిన్న రహదారులను అధికారులు పట్టించుకోకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతోందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజల నుంచి పలు ఫిర్యాదులు వెళ్లినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. వర్షాలు ప్రారంభమైతే రహదారులపై నీరు నిలిచి ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ రోడ్డు పనులను వేగవంతం చేయడంతో పాటు గుంతలను తక్షణమే పూడ్చి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై "వినతిపత్రం"



**ముఖ్యమంత్రి కలిసిన "ఎమ్మెల్యే కూన రవికుమార్ "**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆమదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అమరావతిలో ముఖ్యమంత్రి కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నాగావళి--వంశధార నదుల అనుసంధానానికి చేపట్టాల్సిన పనులపై ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు అమలైతే జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ వివరించారు. నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, సాగునీటి వనరుల మెరుగుదల మరియు ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# డాక్టర్ డీ ,ప్రేమానందం గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీతను సంగారెడ్డి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు



చింతా ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో డి ప్రేమానందం కు అవార్డు వచ్చిన సందర్భంగా సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కారించారు. వారితో పాటు కొండాపూర్ మండల మాజీ ఎంపీపీ అధ్యక్షులు బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, ఏం విటల్, మండల ప్రధాన కార్యదర్శి పి గోవర్ధన్ రెడ్డి, సదాశివపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ కౌన్సిలర్ జీవి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎండి మజీద్, మైనార్టీ సంగారెడ్డి పట్టణ బిఆర్ఎస్ నాయకులు, పంచాయతీ మెంబర్ ఎం కిష్టయ్య తదితరులు, పాల్గొని శుభాకాంక్షలు సత్కరించారు.



# చిన్నారుల చిరునవ్వుల్లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..








**జగ్గారెడ్డి సేవాభావానికి ప్రజల ప్రశంసలు**
**350 మంది చిన్నారులకు సైకిళ్ల పంపిణీ, 200 కిలోల భారీ కేక్ కట్, కాంగ్రెస్ సేవా కార్యక్రమాలకు సంగారెడ్డిలో విశేష స్పందన**

సంగారెడ్డి, జూన్ 19: తెలుగు జ్యోతి

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టీ . జగ్గా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తూ 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసి తన సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు.దవేడుకల్లో భాగంగా 200 కిలోల భారీ కేక్‌ను చిన్నారులతో కలిసి కట్ చేసిన జగ్గారెడ్డి, ఆనందాన్ని పంచుకోవడంతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తు చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధికి, వారి భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లాకు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్), భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ (ఓడీఎఫ్), ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ వంటి కీలక కేంద్ర సంస్థలను కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తోందని విమర్శించారు. మాజీ ప్రధాని జవహర్లల్ నెహ్రూపాలనపై విమర్శలు చేస్తున్న బీజేపీ నాయకులు, దేశ నిర్మాణంలో కాంగ్రెస్ కుటుంబం చేసిన సేవలను గుర్తించాలని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలు, సేవల గురించి చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, అదే సమయంలో గత 12 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలపై బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించిన జగ్గారెడ్డి, దేశ యువతకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ దేశానికి నాయకత్వం వహించే సామర్థ్యం కలిగిన నేత అని పేర్కొన్న జగ్గారెడ్డి, దేశ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలుస్తున్న జగ్గారెడ్డి ప్రజల మనిషిగా మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# ఒడిశాలో సంచలన నిర్ణయం.. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య

భువనేశ్వర్, జూన్ 19 తెలుగు జ్యోతి

విద్యారంగంలో ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కేజీ నుంచి పీజీ వరకు విద్యను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజహి ప్రకటించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. దేశంలో కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా ఒడిశా నిలవనుందని సీఎం తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకుపైగా విద్యార్థులు లబ్ధి పొందనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి రావడంతో విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సాహం లభించనుంది.

ఇప్పటి వరకు పదో తరగతి వరకు మాత్రమే ఉచిత విద్య అందుబాటులో ఉండగా, తాజా నిర్ణయంతో డిగ్రీ, పీజీ స్థాయి వరకు కూడా విద్య పూర్తిగా ఉచితంగా అందించనున్నారు. ఈ పథకం అమలుతో రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా సుమారు రూ.30 కోట్ల అదనపు భారం పడనున్నట్లు అంచనా వేస్తున్నారు. విద్యా నాణ్యత పెంపుపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రానున్న మూడేళ్లలో 45 వేల మంది ఉపాధ్యాయులను నియమించడంతో పాటు 4 కొత్త విశ్వవిద్యాలయాలు, 18 ప్రభుత్వ కళాశాలలను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. ప్రజలను ఆధారపడేలా చేసే ఉచిత పథకాల కంటే విద్య, వైద్యం వంటి మౌలిక సేవలను నాణ్యతతో ఉచితంగా అందించడమే నిజమైన ప్రజాసేవ అని సీఎం మోహన్ చరణ్ మాఝీ అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది





వేయడంతో పాటు కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# రుద్రారంలో ఘోర ప్రమాదం.. టిప్పర్ లారీ కింద పడి వలస కార్మికుడు మృతి

పటాన్‌చెరు, జూన్ 19: తెలుగు జ్యోతి. రిపోర్టర్ మన్నే ప్రసాద్

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం పరిధిలోని లక్ష్మారం గేట్ సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర ప్రమాదంలో బీహార్‌కు చెందిన ఓ వలస కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రంలోని కగారియా జిల్లా, మహేష్ కుంట్ గ్రామానికి చెందిన సూరజ్ కుమార్ (25) గత కొంతకాలంగా ఆర్‌కేసీపీఎల్ కంపెనీలో లేబర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో రుద్రారంలోని లక్ష్మారం గేట్ సమీపంలో ఫ్లైఓవర్ పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుపై పనులు నిర్వహిస్తున్నాడు.అదే సమయంలో టీఎస్ 15 టీ 8695 నంబర్ గల టిప్పర్ లారీ డ్రైవర్ కన్నయ్య సహార్ (35) వాహనాన్ని వెనక్కి తీస్తుండగా, సూరజ్ కుమార్ అతనికి సైడ్ చెబుతున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సూరజ్ కుమార్ కాలు జారి కిందపడిపోయాడు. అది గమనించని డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని వెనక్కి నడపడంతో టిప్పర్ లారీ అతని కడుపు, వీపు భాగాల మీదుగా వెళ్లింది.దీంతో తీవ్ర గాయాలపాలైన సూరజ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ ఘటనపై మృతుడి సహచర కార్మికుడు లలన్ కుమార్ (20) పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఫిర్యాదులో పేర్కొంటూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరాడు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. కాగా, పని ప్రదేశాల్లో భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని కార్మికులు, స్థానికులు కోరుతున్నారు.మృతుడు సూరజ్ కుమార్ స్వస్థలం బీహార్ రాష్ట్రం కాగా, ప్రస్తుతం రుద్రారంలో తోషిబా కంపెనీ సమీపంలో నివాసం ఉంటూ ఆర్‌కేసీపీఎల్ కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం.

## ఏ, మల్లేశం ముదిరాజ్ గృహప్రవేశం లో పాల్గొన్న, రాష్ట్ర నాయకులు, డీ ప్రేమానందం .







తెలుగు జ్యోతి న్యూస్ జూన్ 18 సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామానికి చెందిన అమ్రాది మల్లేష్ ముదిరాజ్ లింగంపల్లి లో నూతన నూతన గృహం నిర్మించారు. ఆ గృహప్రవేశం పూజా కార్యక్రమం ఈరోజు లింగంపల్లిలో నిర్వహించారు, ఈ ప కార్యక్రమానికి హాజరై అమ్రాది మల్లేశం ముదిరాజ్ వారి కి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ కమిషన్ మాజీ డైరెక్టర్, డీ ,ప్రేమానందం తో పాటు గోపులారం గ్రామ సర్పంచ్ జి మహేశ్వరి సతీష్, జి పుణ్యవతి రాములు ఉప సర్పంచ్, అమ్రాది రుక్మయ్య మాజీ ఉపసర్పంచ్ ,పంచాయతీ మెంబర్లు జి నవీన్, డి సుజాత విద్యానందం , ఎం వీరమణి కిష్టయ్య, పంచాయతీ మాజీ మెంబర్లు జి లక్ష్మయ్య యాదవ్, జి శ్రీనివాస్ యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు అమ్రాది శ్రీకాంత్, అమ్రాది శేఖర్, అమరావతి చందు, అమరావతి శివ, మరియు అమ్రాది మల్లేశం ముదిరాజ్ వారి కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

## కొత్తూరు వై జంక్షన్‌లో హెల్మెట్ ధరిద్దాం.. ప్రాణ భద్రతను కాపాడుకుందాం ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 19

రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ సూచించారు. శుక్రవారం కొత్తూరు వై జంక్షన్ వద్ద నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి వివరించి, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, సెల్‌ఫోన్ వినియోగం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ, షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ శంకరయ్య,, కొత్తూరు ఎస్‌హెచ్‌ఓ నరసయ్య తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## డాక్టర్ డీ ప్రేమానందం ను పూలమాలలతో శాలువాలతో మెమొంటో ఇచ్చి సత్కరించారు.







గంగా నర్సరీ మేనేజింగ్ డైరెక్టర్ ,ఐ సి మోహన్, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ డైరెక్టర్ గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి.

తెలుగు జ్యోతి న్యూస్ సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం కోపులారం గ్రామానికి చెందిన డి ప్రేమానందం గత ,30 సంవత్సరాల నుంచి సామాజిక సేవా కార్యక్రమాలు, సామాజిక ఉద్యమ కార్యక్రమాల్లో, వివిధ ప్రజా సంఘాలలో, సమ సమాజ నిర్మాణం కోసం, మరియు తెలంగాణ మలివిడత ఉద్యమ దశలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలో వ్యాధిగ్రస్తులకు ట్రీట్మెంట్ చేయించడంలో, మారుమూల ప్రాంత గ్రామాలకు, రోడ్ల నిర్మాణం, విద్యుత్ సమస్యపై, ఆర్టీసీ బస్సుల సౌకర్యంపై, ప్రభుత్వ హాస్టల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సౌకర్యాల కోసం, మంచినీటి సౌకర్యం కోసం, ప్రభుత్వ ఆసుపత్రిలో పేద వ్యాధిగ్రస్తులకు పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం, చేయించడంలో చురుకుగా పాల్గొన్నారు. చురుకుగా సమాజసేవలో తనకు తోచిన సహాయం చేస్తున్నందున, గౌర డాక్టర్ అవార్డు వచ్చిన సందర్భంగా డి ప్రేమానందం ను ఘనంగా సత్కరించారు. ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు సమాజ సేవలో సోషల్ వర్క్ లో చురుకుగా పాల్గొన్న కోపారం డి ప్రేమానందం ను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డును అందించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలియజేసి సత్కరిస్తున్నారు. ఈరోజు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించిన వారు రాజు యాదవ్ బి ఆర్ ఎస్ నాయకులు , బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ఏం కిష్టయ్య దళిత సంగం నాయకులు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించినారు.

## బస్తీలలో నిరంతర మంచినీటి సరఫరా కు కృషి చేస్తా.......జలమండలి డీ.జి.ఎం నరేందర్ రెడ్డి



తెలుగుజ్యోతి,గచ్చిబౌలి జూన్ 19:

అంజయ్య నగర్ లో డ్రైనేజీ సమస్య,మంచినీటి సమస్య, స్మశానవాటికల్లోకి డ్రైనేజ్ వాటర్ కలుస్తుందని దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు జలమండలి అధికారులకు ఫిర్యాదు చేయగా, స్పందించిన జలమండలి అధికారి డీజిఎం నరేందర్ రెడ్డి,మేనేజర్ విక్రమ్ రెడ్డి,అంజయ్య నగర్ బస్తీలో పర్యటించి పనుల నాణ్యతను పరిశీలించడం జరిగింది.పలు సమస్యలను అధికారుల దృష్టికి స్థానికులు తీసుకురాగా, పరిశీలించి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోడల నరసింహసాగర్,బి జె పి కొండాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఎం ఆంజనేయులు సాగర్, అంజయ్య నగర్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గుప్తా, నాయకులు మన్నెం కొండ సాగర్, భాస్కర్ రెడ్డి, విక్రమ్ ,జి రవీందర్ సాగర్, కృష్ణ మేస్త్రి ,రాజు, జి కృష్ణ ,మురళి, శ్రీనివాస సాగర్, స్వామి సాగర్, సత్యనారాయణ, తదితరులు బస్తీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ డి. ప్రేమానందంకు ఘన సన్మానం




గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ డి. ప్రేమానందంను సంగారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ డి. ప్రేమానందంకు గౌరవ డాక్టరేట్ అవార్డు లభించిన సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎం. విఠల్, మండల ప్రధాన కార్యదర్శి పి. గోవర్ధన్ రెడ్డి, సదాశివపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, సదాశివపేట పట్టణ నాయకులు అశోక్, సంగారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్ జి.వి. శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎం.డి. మజీద్, సంగారెడ్డి పట్టణ మైనారిటీ బీఆర్ఎస్ నాయకులు, ఎం. కిష్టయ్య తదితరులు పాల్గొని డాక్టర్ డి. ప్రేమానందంకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ‘అమరన్’ దర్శకుడితో ధనుష్ కొత్త మూవీ..

తమిళ స్టార్ నటుడు ధనుష్ 55వ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఞ55గా తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి ‘హవీ’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ, మేకర్స్ ‘హవీ ఖీఱతీర కౌతీఱఎవ’ పేరుతో అదిరిపోయే గ్లింప్స్‌ను విడుదల చేశారు. దట్టమైన అడవులు, కొండల నడుమ సాగే ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా ఈ గ్లింప్స్ కట్ చేశారు. అమాయక గిరిజనులను సాయుధ బలగాలు చుట్టుముట్టగా, భయంతో ఉన్న వారంతా ఒక్కసారిగా “అణ్ణా మలైయార్‌కు!” అని నినదించే సీన్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. ఆ వెంటనే వర్షం, పొగమంచు మధ్య చేతిలో తుపాకితో ధనుష్ వయలెంట్ అవతారంలో ఎంట్రీ ఇస్తాడు. తుపాకులు పట్టుకున్న బలగాలతో ఒంటిచేత్తో తలపడే యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. ఈ చిత్రాన్ని మేకర్స్ మల్టీ-పార్ట్ సిరీస్‌గా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మొదటి భాగాన్ని తీసుకొస్తున్నారు. ‘అమరన్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ‘హవీ’పై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, టాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి, యంగ్ సెన్సేషన్ శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఫస్ట్ స్ట్రైక్‌లో కేవలం ధనుష్ యాక్షన్ పోర్షన్ మాత్రమే చూపించి, మమ్ముట్టి, సాయి పల్లవి లుక్స్‌ను సస్పెన్స్‌గా ఉంచారు. సాయి పల్లవి ఈ చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని టాక్. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ గ్లింప్స్‌కు ప్రాణం పోసింది. వండర్‌బార్ ఫిలింస్, ఆర్‌టేక్ స్టూడియోస్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. గ్లింప్స్‌తో పాటే రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేశారు. ‘హవీ’ చిత్రం 2026 అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.



# కాజల్ అగర్వాల్ బర్త్‌డేకు బాలయ్య గిఫ్ట్..

## NBK111లో హీరోయిన్‌గా ఎంట్రీ, ఫస్ట్ లుక్ విడుదల

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం NBK111 నుంచి మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. నేడు హీరోయిన్ కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రంలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో గత కొన్ని వారాలుగా ఈ ప్రాజెక్ట్‌పై నెలకొన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది. ఈరోజు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ సింపుల్ చీరకట్టులో, కళ్లజోడు ధరించి అత్యంత గంభీరంగా కనిపించింది. కార్యాలయ వాతావరణంలో నిలబడి ఉన్న ఆమె లుక్‌లో సీరియస్‌నెస్, పవర్‌ఫుల్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్‌ను ఇలా డీ-గ్లామర్ లుక్‌లో చూపించడంతో పాత్రపై క్యూరియాసిటీ ఒక్కసారిగా పెరిగింది. పోస్టర్‌తో పాటు చిత్ర బృందం కాజల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది. ‘భగవంత్ కేసరి’ తర్వాత బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. ‘భగవంత్ కేసరి’లో కాజల్ పాత్రకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే NBK111లో మాత్రం ఆమె పూర్తి స్థాయి కథానాయికగా, కథను మలుపు తిప్పే కీలక పాత్రలో కనిపించనుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. యాక్షన్, ఎమోషన్‌ల మేళవింపుగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది.

# ఫోక్ సింగర్ నాగదుర్గకు బంపర్ ఆఫర్..

**ఆ టాప్ బ్యానర్‌లో హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్!**

‘కాపోళ్ల ఇంటికాడా’, ‘పేరుగల్ల పెద్దిరెడ్డి’, ‘దారి పొంటొత్తుండు’ వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తన మార్కు జానపద నృత్యాలతో సెన్సేషన్ సృష్టించిన ఈ తెలంగాణ జానపద కళాకారిణి, ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్ పై హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కి చెందిన ‘సుకుమార్ రైటింగ్స్’ (ాబఎబఝతీ ఔతీఱఅఅస్త్రం) మరియు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కి చెందిన ‘బన్నీ వాస్ ప్రొడక్షన్స్’ సంయుక్తంగా నిర్మిస్తున్న ఒక క్రేజీ ప్రాజెక్టులో నాగదుర్గకు హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్ దక్కింది. ఈ సినిమాలో హీరోగా వైవిధ్యమైన పాత్రలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియదర్శి నటించబోతున్నాడు. ఈ సినిమాతో వంశీ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇప్పటికే ‘కలివి వనం’ అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో, ప్రియదర్శి సరసన లీడ్ రోల్ పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. నాగదుర్గ పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది. ఈ కాంబినేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు, టైటిల్ మరియు పూర్తి నటీనటుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్లు సమాచారం





# భారీతనంతో ఆకట్టుకునేలా ‘నాగబంధం’ ట్రైలర్

రూ.100 కోట్ల బడ్జెట్ అనగానే సాధారణంగా పేరున్న హీరోలనే పెడుతుంటారు. కానీ ఒక సినిమాలో నటించిన అనుభవమున్న విరాట్ కర్ణ అనే కుర్రాడిని పెట్టి తీసిన చిత్రం ‘నాగబంధం’. అనంత పద్మనాభ స్వామి బ్యాక్ డ్రాప్ స్టోరీతో దీన్ని తీశారు. వచ్చే నెల 3న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. భారీతనంతో ఇది ఆకట్టుకుంది. ట్రైలర్ బట్టి చూస్తే అనంత పద్మనాభ స్వామి దేవాలయంలోని స్వర్ణపుష్పం దక్కించుకునేందుకు కొందరు విలన్స్ ప్రయత్నిస్తుంటారు. ఈ ప్రయాణంలో హీరో వాళ్లకు సాయపడాల్సి వస్తుంది. తర్వాత ఏమైంది? హిమాలయాల్లో ఉండే నాగసాధువులు ఎందుకు వచ్చారు? లాంటి అంశాలే స్టోరీలా అనిపిస్తుంది. ప్రతి ఫ్రేమ్‌లో భారీతనం కనిపించింది. యాక్షన్, రక్తపాతం కూడా గట్టిగానే చూపించారు. నభా నటేశ్ హీరోయిన్ కాగా అభిషేక్ నామా దర్శకుడు. ఇందులో నటించిన చాలామంది కొత్తవాళ్లే. వీళ్లపై రూ.100 కోట్ల బడ్జెట్ పెట్టేశారు. మరి తెలుగు ప్రేక్షకుల్ని ఇది ఏ మేరకు మెప్పిస్తుందనేది చూడాలి?

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223